# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన




జగిత్యాల జూలై 02 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారం గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు ఆత్మహత్యల నివారణ రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు సైబర్ మోసాలు నివారణ పై అవగాహన సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సారంగాపూర్ ఎస్ఐ గీత మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహకారులు ఉంటాయన్నారు వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు

# త్రిశక్తి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు




మెట్ పల్లి జూలై 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల త్రిశక్తి మాత ఆలయ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి కండువాను కప్పి వేద ఆశీర్వచనాన్ని అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నాయకులు లింబాద్రి ఆలయ నిర్వాహకులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత.

**-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.**
**-పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**




కోరుట్ల జూలై 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల గ్రామ ఇందిరమ్మండ్ల కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ అచ్చ లావణ్య గోపు సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు లబిదారులు పాల్గొన్నారు

# జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు.

**పలువురు వైద్యులను సన్మానించిన పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత నేతలు.**



కోరుట్ల జూలై 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ భవనంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్న పలువురు డాక్టర్లను శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ బీదాన్ చంద్రరాయి జన్మదినం సందర్భంగా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారు భారత ప్రభుత్వం 1991 జూలై 1 జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించి దేశంలోనే మొట్టమొదటిగా విశిష్టమైన సేవలు అందించినందుకు గుర్తింపుగా కొనసాగించడం జరుగుతుంది సమాజంలో ప్రజలపై సామాజిక స్పృహతో సేవాభావంతో మన వైద్యులు సేవలందిస్తున్నారు వైద్యులు నిద్రాహారాలు మాని వారి ఆరోగ్యం దెబ్బతింటున్న రోగుల ఆరోగ్యం బాగుపడాలనే తపనతో వైద్యం చేస్తున్నారని కొనియాడారు వైద్యులు సూచించిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్పిఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవి సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి కోశాధికారి అందే రాజ్ కుమార్ యువత ఉపాధ్యక్షులు బండి సురేష్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ సహాయ కార్యదర్శి రావడం మహేందర్ కోశాధికారి రుద్ర విగ్నేష్ పద్మశాలి వైద్యులు అల్లే మహదేవ్ వేముల ప్రభాకర్ అరుణ భోగ శంకర్ నడికట్ల సంతోష్ మధుశ్రీ ఫిజియోథెరపీ శివకుమార్ ఆడెపు నరేష్ రుద్ర సురేష్ డైరెక్టర్స్ ఎక్కల్ దేవి రామచంద్రం పడాల గణేష్ గాజంగి మనీష్ బైరి ఆనంద్ కటుకం శివ దైవశెట్టి వంగరి గణేష్ అల్లె లక్ష్మీనారాయణ ధర్మన్న తదితరులు పాల్గొన్నారు

# చెట్లను నాటిన పద్మశాలి యువత నేతలు..

కోరుట్ల జూలై 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రభుత్వ కళాశాల మైదానంలో పద్మశాలి యువత కోశాధికారి రుద్ర విగ్నేష్ జన్మదిన సందర్భంగా చెట్లను నాటారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పెండం గణేష్ యువత అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ను మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షిత అనే నినాదంతో పర్యావరణం పరిరక్షణలో భాగంగా బుధవారం వేప బాదం అల్ల నేరేడు జువ్వి చెట్లను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందన్నారు వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయి మనుషుల జీవనం వృక్షాలు ఎంతో ఉపయోగపడతాయి యువత ఆధ్వర్యంలో నాటిన ఈ చెట్లు పూర్తిగా ఆక్సిజన్ ని వదిలి పర్యావరణంలో కాలుష్యాన్ని నివారిస్తాయి అంతేకాక మైదానంలో నడిచే పాదాచారులకు ఆటలాడే క్రీడాకారులకు చిన్న పిల్లలకు సేద తీరే వృద్ధులకు స్వచ్ఛమైన గాలిని అందించి ఆహ్లాదాన్ని ఇస్తాయి ప్రతి ఒక్కరు తమ విధిగా ఒక్కో చెట్టును నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో యువత ఉపాధ్యక్షులు బండి సురేష్ ప్రధాన కార్యదర్శి



చింతకింది ప్రేమ్ సహాయ కార్యదర్శి రాడం మహేందర్ కోశాధికారి రుద్ర విగ్నేష్ రుద్ర సురేష్ గుంటుక ప్రశాంత్ గాజంగి మనీష్ బైరి ఆనంద్ కటుకం శివ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటీజన్లకు ప్రభుత్వం అండ.

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జులై 02 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటీజన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని వారి సమస్యల పరిష్కారానికి తాను ఏళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజెన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు డే కేర్ నిర్వహణ బాధ్యత ను అసోసియేషన్ కే అప్పగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు కలెక్టర్ కు సిఫార్సు చేయాలని జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల వేధింపుల నివారణకు అవగాహన సదస్సు ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లో నిర్వహించాలని ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను ఆహ్వానించాలని ఎమ్మెల్యే ను కోరారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు జిల్లాలో సీనియర్ సిటీజన్స్ కేసులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు ఈకార్యక్రమంలో



సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కే సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ బత్తుల శంకర్ నాయిని సంజీవ రావు ఎండి ఇక్బాల్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కరుణ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు

**-నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి లక్ష పుష్పార్చన.**

కోరుట్ల జూలై 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు ఇందులో భాగంగా వారాహి మాత కు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు ఈ సందర్భంగా గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని తెలిపారు వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొట్ట మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు దసరా నవరాత్రులకు వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి



నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం దీపం నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవాధ్యక్షులు కట్ట నారాయణ అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్ లక్కంపల్లి విజయ్ నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం చింతకింది సత్యనారాయణ కార్తీక్ ప్రవీణ్ రాము కళ్యాణ్ వెంకటేష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులకు భూమి పూజ..

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జూలై 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 29, 30, 31, 3, 6, 8వ వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ 44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు 30, 8వ వార్డులలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పట్టణంలో అన్ని ఆలయాలు మజీద్ చర్చ్ లకు నిధులు మంజూరు చేయటం జరిగిందని పట్టణం పచ్చదనం పారిశుధ్యం ప్రజల సహకారం అవసరమని జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానన్నారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 140 కోట్ల నిధులు పట్టణ అభివృద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు నూతనంగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నమన్నారు ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని భవిష్యత్ అవసరాల తరాల కోసం ఆలోచన చేయాలని రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నానన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్



స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ డిఈ వరుణ్ ఏఈ లు శరన్ అనిల్ నాయకులు క్యాదాసు నాగయ్య దుమల రాజ్ కుమార్ పంబాల రాము ఖాజిం అలీ కొలగాని ప్రేమలత సత్యం వరనాసి మల్లవ్వ తిరుమలయ్య రంగు మహేష్ ఓరుగంటి ప్రభాకర్ రావు మహేందర్ రావు ఈశ్వర్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా సంపత్ కుమార్

జగిత్యాల జులై 02 (వుదయం ప్రతినిధి) బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా బొల్లంపెల్లి సంపత్ కుమార్ ను నియమిస్తూ బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటన జారీ చేశారు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సెంట్రల్ కోఆర్డినేటర్ అండ్ స్టేట్ కోఆర్డినేటర్ నిశాని రామచంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న ఆదేశానుసారం బుధవారం బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటించారు ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని నాకు అప్పగించినందుకు వారి మాటను తప్పకుండా పాటిస్తూ వారికి నా హృదయపూర్వక జై భీమ్ లు తెలియజేస్తున్నాను రాబోయే స్థానిక ఎలక్షన్లకు మున్సిపల్ ఎలక్షన్లకు గెలుపు దిశగా కృషి చేస్తానని సంపత్ కుమార్ పేర్కొన్నారు

